క్లుప్తంగా

సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలకు ఎంపిక


రవీందర్

కాటారం: ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ కబడ్డీ క్రీడా పోటీలకు మహాముత్తారం మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు పోలం రవీందర్ ఎంపికయ్యారు. గత నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన కబడ్డీ క్రీడాపోటీల్లో రవీందర్ ప్రతిభ కనబర్చారు. దీంతో నిర్వాహకులు ఢిల్లీలో ఈ నెల 8 వరకు జరగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ కబడ్డీ టోర్నమెంట్‌కు ఎంపిక చేశారు. రవీందర్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. జనరల్ పోస్టాఫీస్ చీఫ్ పోస్టు మాస్టర్ వై ప్రసాద్, కోచ్ వెంకటేశ్‌గౌడ్, భూపాలపల్లి జిల్లా సెక్రటరీ పండుగ శ్రీనివాస్‌యాదవ్ రవీందర్ ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

సబ్ డివిజన్ స్థాయి క్రీడోత్సవాలు

కాటారం: ట్రస్మా ఆధ్వర్యంలో ఈ నెల 4,5న మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ ఆవరణలో సబ్ డివిజన్ స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు ట్రస్మా ఏరియా కమిటీ అధ్యక్షుడు కొట్టె శ్రీశైలం, జిల్లా జనరల్ సెక్రటరీ సంపత్‌రావు, ఉపాధ్యక్షులు జనగామ కార్తీక్‌రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని 19 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఖోఖో, కబడ్డీ పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. 5న ముగింపు కార్యక్రమం ఉంటుందని అందులో భాగంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. సబ్ డివిజన్‌లోని క్రీడాభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ట్రస్మా బాధ్యులు కోరారు.

పలకల పంపిణీ



టేకుమట్ల: మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన ఆనందపు రాజేందర్–లావణ్యల కూతురు అక్షర జయంతి సందర్భంగా గురువారం అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలకలు, పెన్నులు, పండ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

విజయవంతం చేయాలి

భూపాలపల్లి రూరల్: లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని ఈనెల 4న ఉదయం11గంటలకు కలెక్టర్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులు, జిల్లాలోని అంధులైన దివ్యాంగులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సొసైటీ కమిటీలో చేరేలా చూడాలి



వాజేడు: మండల పరిధిలోని చెరుకూరు గ్రామానికి చెందిన పోశమ్మ ఇసుక క్వారీ సొసైటీ కమిటీలో బయ్యారం, మోతుకులగూడెం, రేగులపాడు గ్రామాల వారు చేరేలా చూడాలని ఎంపీడీఓ విజయకు చెరుకూరు గ్రామస్తులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెసా గ్రామ సభ నిర్వహించిన సమయంలో చెరుకూరు, బయ్యారం, రేగుల పాడు, మోతుకులగూడెం గ్రామస్తులం మాట్లాడుకున్నామన్నారు. చెరుకూరు గ్రామం నుంచి ఇప్పటికే 9 మంది కమిటీ ఉండగా బయ్యారం, రేగులపాడు, మోతుకుల గూడెం మూడు గ్రామాల నుంచి ఒక్కో సభ్యురాలును ఎంపిక చేసి చెప్పాలని తెలిపినట్లు పేర్కొన్నారు. కానీ, వారు కమిటీలోకి సభ్యులను సూచించకుండా 9 మంది కమిటీలో అధ్యక్ష, కార్యదర్శి పోస్టులను ఉంచుకుని ఉపాధ్యక్షుడు, కోశాధికారి, సెక్రెటరీ పోస్టులు కావాలని పట్టుబట్టినట్లు తెలిపారు. 9 మంది సభ్యులకు రెండు పోస్టులు ఉంచుకుని ముగ్గురికి మూడు పోస్టులను ఎలా ఇస్తామని అన్నారు. ఈ విషయాన్ని మూడు గ్రామాల వారికి చెప్పి పోశమ్మ ఇసుక క్వారీ సొసైటీ కమిటీలో చేరేలా చుడాలని ఎంపీడీఓను కోరారు.

సన్మానం

వాజేడు: మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన వీరభద్ర ప్రసాద్‌ను మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం జిల్లాలోని పలువురు తహసీల్దార్లు, సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. తహసీల్దార్లు విజయ్ భాస్కర్, సృజన్, గిరిబాబు, జగదీశ్, రవీందర్, వాజేడు డీటీ రాహుల్ చంద్ర వర్మ, ఆర్ఐ కుమారస్వామి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు


గణపురంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

గణపురం: గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణ రావు అన్నారు. గురువారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మైలారం గ్రామంలో రూ 37.72 లక్షల ఎఫ్డీర్ నిధులతో ఎస్ఆర్ఎస్పీ–34ఆర్ కాల్వ శాశ్వత పనులకు, రూ.8 లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బుర్రకాయల గూడెంలో రూ.10 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మండలకేంద్రంలో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి, సీతారాంపురంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి, బస్వరాజుపల్లి, చెల్పూరు గ్రామాల్లో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి నిరుపేదకు అందేలా చూస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కలసి ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

టేకుమట్ల: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట గిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన క్యాలెండర్‌ను గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనరాయణరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంగి రవి, జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, కోరె చందు, కొలుగూరి అనిల్, కుమార్, వైనాల రవీందర్, వంగ నరేష్, నాంపెల్లి వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ టీఎస్..


టేకుమట్ల: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎస్టీయూ టీఎస్ క్యాలెండర్ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుర్రె ప్రవీన్‌కుమార, రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నీలిమారెడ్డి, పలు మండలాల అధ్యక్షులు ఓరుగంటి రవీందర్, వేణు, శిరీషా, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె


సమ్మెలో పాల్గొన్న కార్మికులు

చిట్యాల: మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీ కార్మికుల సమ్మె గురువారం రెండవ రోజు కొనసాగుతుంది. ఈ సందర్భంగా హమాలీ సంఘం అధ్యక్షుడు సరిగొమ్ముల సురేష్ మాట్లాడుతూ.. హమాలీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. హమాలీలకు బోనస్ కింద రూ.65 వందల నుంచి పది వేలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికుల గుర్రం నర్సయ్య, బండారి మధుకర్, ఆరెపల్లి సమ్మయ్య, ఆరెపల్లి ఎల్లయ్య, కట్కూరి కుమార్, ఆరెపల్లి శ్రీనివాస్, సరిగొమ్ముల రాజేందర్, జన్నె సుమన్, దాసారపు సాంబయ్య, మొలుగూరి అయిలయ్య, శీలపాక నాగరాజు, కట్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఔదార్యం


క్యాలెండర్లు అందజేస్తున్న ఎంఈఓ సంజీవరెడ్డి

కాటారం: మహాముత్తారం మండలం కొర్లకుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులపై తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు సమానంగా తమ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉండాలనే భావనతో విద్యార్థుల ఫొటోతో కూ డిన నూతన సంవత్సర క్యాలెండర్, ఐడెంటి కార్డులను సొంత ఖర్చులతో తయారు చేయించారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శిరీష ఆధ్వర్యంలో ఎంఈఓ సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపజేసి విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వం పలు రకాలుగా ఆదుకుంటున్నప్పటికీ ఉపాధ్యాయులు సైతం తమ వంతు తోడ్పాటును అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కామిడి సతీశ్‌రెడ్డి, కుసుమ కృష్ణమోహన్, సుష్మ, రాధిక, సతీశ్‌కుమార్, సమ్మయ్య, మౌనిక పాల్గొన్నారు.

వర్గీకరణ అమలు చేయాల్సిందే..

● ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి


మాట్లాడుతున్న చంద్రమౌళి

కాళేశ్వరం: రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను అమలు చేయాల్సిందేనని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళిమాదిగ అన్నారు. గురువారం మహదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్ష డప్పులు, వేల గొంతుల మహా ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడానికి కళాకారుల యాత్ర మహాదేవపూర్ మండలంలో ఈనెల 7న ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుల సంఘాల నాయకులు వర్గీకరణ కోరుకునే ప్రతి ఒక్కరూ కళాకారుల సన్నాహక యాత్రకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్‌మాదిగ, నాయకులు గాజుల భిక్షపతి, జిల్లా నాయకులు నల్లబుగా ధర్మయ్య, తూటీచర్ల దుర్గయ్య,జిల్లెల్ల నాగరాజు, కేసారపు నరేష్,మంతెన చిరంజీవి,రాజబాబు, పత్తి మల్లేష్,బేడ బుడగ జంగాల అధ్యక్షులు రాజయ్య,లింగాల నిఖిల్, చింతకుంట సదానందం, మంథని రవితేజ, రాము, అంబాల వెంకటేష్, బాలమల్లు ఉన్నారు.

ఉపాధ్యాయులకు టైం స్కేల్ ఇవ్వాలి


సమ్మక్క తల్లికి మొక్కులు చెల్లిస్తున్న ఉపాధ్యాయులు

ఏటూరునాగారం: ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాల్లో 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న తమకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని కోరుతూ కాంట్రాక్టు ఉపాధ్యాయులకు గురువారం సమ్మక్క తల్లికి మొక్కులు చెల్లింస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోదెం రవీందర్ మాట్లడుతూ.. కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు ప్రతీ నెల1న జీతాలు చెల్లించాలని అన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధరమ్ సోత్ రాజు, సమ్మక్క సారలమ్మ పూజారులు వట్టం శంకర్, అరుణ్ కుమార్, శ్రీరామ్, కిషన్ ఉన్నారు.

అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

● ఎస్సై గోగికారి ప్రసాద్


వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

టేకుమట్ల: వాహనాల్లో నిషేధిత పదార్థాలు రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో పోలీసులు విస్తృత తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానితుల వాహనాలను స్వాధీనం చేసుకుని వివరాలను తీసుకుని వదిలిపెట్టారు. అలాగే వాహన పత్రాలు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లు ఉన్నారు.

కొత్తగూడేన్ని గ్రామ పంచాయతీగా ప్రకటించాలి

● పరికి ప్రసాద్


మాట్లాడుతున్న నాయకులు

ఏటూరునాగారం: దొడ్ల కొత్తూరు(కొత్తగూడెం) గ్రామాన్ని గ్రామ పంచాయితీగా ప్రభుత్వం ప్రకటించాలని అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు పరికి ప్రసాద్ అన్నారు. గురువారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి సీతక్క కొత్తగూడెం గ్రామాన్ని పంచాతీయగా ప్రకటించి అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తిప్పనపల్లి రవీందర్, తుడుందెబ్బ నాయకులు పాపారావు, పాయం లక్ష్మయ్య, సత్యం, రాజు, వేణు, నగేష్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


మల్హర్: పరారమర్శిస్తున్న మధు


పలిమెల: పరామర్శిస్తున్న నాయకులు

మల్హర్: మండలంలోని రుద్రారంలో మొండయ్య, వల్లెంకుంట గ్రామంలో లక్ష్మి ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు గురువారం పరామర్శించారు. బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జాగిరి హరీశ్, నాయకులు తాజోద్దీన్, యాదగిరిరావు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి భరోసా

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో ప్రైవేట్ బ్యాంకుల వేధింపులకు తాళలేక ఇటీవల దేవేందర్‌చందన దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో వారి ఇద్దరు పిల్లలు అనాథలుగా కావడంతో తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, టీం సభ్యులు గురువారం పరామర్శించి భరోసా కల్పించారు.

ఆర్థిక సాయం


భూపాలపల్లి రూరల్: ఆర్థిక సాయం అందిస్తున్న సభ్యులు

అనాథలైనా పిల్లలకు జయశంకర్ ప్రొఫెసర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతి పరామర్శించారు. పిల్లల చదువుల బాధ్యతలు తీసుకుంటామన్నారు. అలాగే రూ.10వేలతో పాటు బియ్యం అందించారు. ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పలిమెల: మండలంలోని నీలంపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్నూరి నీలేశ్ కుమార్తె స్నేహ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమొగిళి నాయకులతో కలిసి గురువారం పరామర్శించారు. ఎంఎస్పీ జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్, తూడిచెర్ల దుర్గయ్య, పత్తి మల్లేష్, ఎంఎస్పీ మహాదేవ్‌పూర్ మండల అధ్యక్షులు జిల్లేల నాగరాజు, పలిమెల మండల నాయకులు కల్లూరి వెంకట్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

శాయంపేట : మండలంలోని గోవిందాపూర్ వద్ద గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు స్కూటీపై తారసపడినట్లు ఎస్సై జక్కుల పరమేశ్ తెలిపారు. వారిని తనిఖీ చేయగా 30 గ్రాముల గంజాయి లభించగా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ ఏనుమాముల మార్కెట్ సమీపంలోని ముసలమ్మకుంట, బాలాజీనగర్‌కు చెందిన దారంగుల దేవేందర్, కొండపల్లి రాకేశ్, దారంగుల సతీష్‌కుమార్ గంజాయిని విక్రయించేందుకు స్కూటీపై పరకాలకు వెళ్తున్నట్లు తెలిపారు. ట్రిపుల్‌రైడింగ్‌కు పాల్పడుతూ అనుమానస్పదంగా కనిపించడంతో తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. దీంతో వారి వద్ద 30 గ్రాముల గంజాయి లభించగా స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఒకరిపై కత్తితో దాడి..

కన్నాయిగూడెం: వ్యకిగత కారణాలతో ఒకరిని కత్తితో దాడి చేసిన సంఘటన మండలంలోని సర్వాయి గ్రామ పంచాయతీ పరిధిలోని చిట్యాల గొత్తికోయగూడెంలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామంలోని కొర్సం మున్నయ్య అనే వ్యక్తి చంద్రయ్య ఇంటికి వెళ్లి తమ ఇంటి వద్ద మాట్లాడాలి రమ్మని చెప్పాడు. దీంతో చంద్రయ్య భార్య కమలతో మున్నయ్య ఇంటివద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో మాట మాట పెరిగి గొడవతో మున్నయ్య అతడి వద్ద ఉన్న కత్తితో చంద్రయ్యను పొడిచాడు. పక్కనే ఉన్న చంద్రయ్య భార్య కమల అడ్డుపడగా ఆమె చేతికి కూడా గాయం అయింది. అంతలోనే చంద్రయ్య శరీరంపై ఆరు కత్తి పోట్లు పొడిచి మున్నయ్య పరారయ్యాడు. చంద్రయ్యను చుట్టుపక్కల వారు వైద్య నిమిత్తం ఏటూరునాగారం, అక్కడి నుంచి వరంగల్‌ని ఎంజీఎంకు తరలించారు. గొడవకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

ఆర్థిక సాయం అందజేత


నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క

ఎస్ఎస్‌తాడ్వాయి: బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని తాడ్వాయి గ్రామానికి చెందిన ఐటీడీఏ ఉద్యోగి మోకాళ్ల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబానికి మంత్రి సీతక్క గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవేందర్, మేడారం జాతర చైర్మన్ లచ్చుపటేల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండి ముజఫర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోడి సతీష్ కుమార్, రాజేందర్, జగదీశ్, రాజిరెడ్డి, జైపాల్ రెడ్డి, చంద్రయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా అంతర్గత రోడ్లు

● ఇబ్బందులు పడుతున్న ప్రజలు
● పట్టించుకోని పాలకులు, అధికారులు


అధ్వానంగా ఉన్న షాపెల్లి గ్రామంలోని రోడ్డు

ఏటూరునాగారం: మండలంలోని షాపెల్లి గ్రామంలో ఉన్న అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. గత ప్రభుత్వం కొన్ని వీధుల్లో మాత్రమే రోడ్లు నిర్మించగా ఈ ప్రభుత్వం వచ్చాక ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. దీంతో గ్రామంలో బురద, దుమ్ముతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. సైడ్ కాల్వల నిర్మాణం కూడా అసంపూర్తిగా ఉన్నాయి. పాలకులు, ప్రభుత్వ అధికారులు గ్రామాభివృద్ధి వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. గ్రామంలో రోడ్లు గుంతలు, ఎగుడు దిగుడుగా ఉండడంతో వృద్ధులు వాటిపై నుంచి నడిచే పరిస్థితి లేకుండా పోయింది. అదుపుతప్పి కింద పడి గాయాల పాలవుతున్నారు. రోడ్లను చదును చేసి సీసీ రోడ్లు శాశ్వతంగా నిర్మించాలని కోరుతున్నారు. సర్పంచ్‌లు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన కావడంతో పట్టించుకునే నాథుడే కరువయ్యారని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లు, కాల్వల నిర్మాణం చేపట్టి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

రోడ్లు నిర్మించాలి



గ్రామంలో రోడ్లు బాగలేక పోక ఇబ్బంది పడుతున్నాం. వృద్ధులు నడిచే పరిస్థితి లేకుండా పోయింది. చిన్న పిల్లలు కింద పడుతున్నారు. పాకులు స్పందించి వీధుల్లో సీసీ రోడ్లు నిర్మించాలి.

– అయిల్ల సారమ్మ, షాపెల్లి

అసంపూర్తిగా సైడ్‌కాల్వలు



గ్రామంలో సైడ్ కాల్వలు నిర్మించాలి. గతంలో ఒక కాల్వ నిర్మాణం చేపట్టారు. కానీ అది అసంపూర్తిగానే మిగిలిపోయింది. ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలు కాల్వలు లేక రోడ్లపైకి వస్తున్నాయి.

– కుక్కల రమ, షాపెల్లి

కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

ఎస్ఎస్‌తాడ్వాయి: భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు చెట్టినేని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కాటాపూర్‌లో ఎర్రోజు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భవనాల నిర్మాణాల్లో కార్మికుల పాత్ర కీలకమన్నారు. భవన నిర్మాణ కా ర్మికులకు ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కాటాపూర్ ఏరియా కార్యదర్శి కాట నర్సింగరావు, ఉపాధ్యక్షులు కనుమల శ్రీను, మబ్బు నరేష్, కార్మికులు ఎట్టి నరేష్, శంకర్, పర్వతాల కృష్ణా, సురబాక నరేష్, బద్దుల యాకయ్య, నామని సారయ్య పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగుల ర్యాలీ



ములుగు: తమ న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న సమ్మె కొనసాగుతుంది. 24వ రోజు జిల్లాకేంద్రంలోని ధర్నా చౌక్ నుంచి ఆర్టీసీ బస్టాండ్, ఏరియా ఆస్పత్రి మీదుగా శాంతిర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం స్పందించాలని నినాదాలు చేశారు. సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడ్య, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, ఫిరోజ్, భిక్షపతిరాథోడ్, చిరంజీవి, సుజాత, రాజేశ్వరీ, ప్రవీణ్, దేవేందర్, చందన, మమత, సుబ్బారెడ్డి, జయ, వసంతలక్ష్మీ, రమేష్, తిరుమల పాల్గొన్నారు.